NARAYANA MEDICAL INSTITUTIONS

# వైద్య నారాయణం


ఆరోగ్య సమాచార స్రవంతి ⟷ చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ



# కిడ్నీ మార్పిడి ఎలా?

శారీరక ఆరోగ్యంలో ప్రతి అవయవానికి ఒక ప్రాధాన్యత ఉంది. ఇందులో కిడ్నీల ప్రాధాన్యత ఎంతో ఉంది. వీటిని గురించి తెలుసుకోవడం అవసరం. ఇవి ఎలా పనిచేస్తాయి, వ్యాధులు వచ్చినప్పుడు ఎలా గుర్తించాలి. మార్పిడి ఎలా చేస్తారు అన్నది తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ వివరాలను తెలుసుకుందాం.





కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స

కిడ్నీలు జీవితాంతం 24 గంటలు రక్తాన్ని శుభ్రపరుస్తుంటాయి. రోజుకు సుమారు 180 లీటర్ల రక్తాన్ని వడబోసి, దానిలో 2 నుంచి 2.5 లీటర్లను మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. రక్తంలోని వ్యర్థ పదార్థాలను (యూరియా, క్రియాటినిన్) మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. శరీరానికి అవసరమైన సోడియం, పొటాషియం వంటి పదార్థాలను సమతుల్యంగా ఉంచుతాయి. రక్తం తయారీకి అవసరమయ్యే హార్మోను కిడ్నీలలో తయారవుతుంది. ఎముకల బలానికి అవసరమైన విటమిన్ 'డి'ను కిడ్నీయే తయారుచేస్తుంది. బీపీని కంట్రోల్‌లో వుంచే హార్మోను కిడ్నీలలో తయారవుతుంది. రక్తములో యాసిడ్

-మిగతా 5వ పేజీలో

### నారాయణే నెంబర్‌వన్

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలలో రాష్ట్రంలో 36 శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించిన ఏకైక ఆసుపత్రి నారాయణ. ప్రైవేట్ ఆసుపత్రులలో దీనిదే రికార్డు. 20కి పైగా డయాలసిస్ యూనిట్ల ద్వారా అత్యధిక డయాలసిస్‌లు చేస్తున్న ఆసుపత్రి నారాయణే. సీఆర్ఆర్‌టీ ద్వారా డయాలసిస్ నిర్వహిస్తున్న ఆసుపత్రిగా (హైదరాబాద్ మినహా) ఒక ప్రత్యేకతను సాధించింది.



నెఫ్రాలజి, యూరాలజి విభాగాధిపతుల ఆధ్వర్యంలో కిడ్నీ మార్పిడులను విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ల బృందం. వరుసగా డా॥ కె.ప్రవీణ్‌కుమార్, డా॥ దేశాయి మాధవ్, డా॥ వి. సూర్యప్రకాశ్, డా॥ జి. చంద్రమోహన్, డా॥ వి.విజయ్‌కుమార్‌రెడ్డి, డా॥ ఆర్. ప్రభావతి (అనస్థీషియా)


| | |
|---|---|
| మాతృత్వానికి గౌరవం<br>నారాయణ ప్రసూతి సేవ - 2లో | అందరిని బాధించే<br>'గ్యాస్' - 3లో |
| బోదకాలికి ప్లాస్టిక్ సర్జరీ - 4లో | మధుమేహులకు వరం<br>HbA1c Analyser - 6లో |


**ACT City ఛానల్‌లో ఈ వారం మీ డాక్టర్**

- డాక్టర్ తిరునావుక్కరసు (సర్జికల్ గ్యాస్ట్రో) తేది: 01-12-13 (ఆదివారం సా॥ 5 గం.)
- డాక్టర్ వేణుగోపాల్‌శర్మ (పీడియాట్రిక్స్) తేది: 08-12-13 (ఆదివారం సా॥ 5 గం.)
- డాక్టర్ అమర్‌రఘునారాయణ్ (ప్లాస్టిక్ సర్జరీ) తేది: 15-12-13 (ఆదివారం సా॥ 5 గం.)
- డాక్టర్ కృష్ణమూర్తి (సైకియాట్రీ) తేది: 22-12-13 (ఆదివారం సా॥ 5 గం.)



## మాతృత్వానికి గౌరవం

# నారాయణ ప్రసూతి సేవ

మాతృత్వం ఉన్నతమైనది. అందులో గర్భధారణ కీలకమైనది. మానవ జన్మకు మొదటి మెట్టు ప్రసూతి సేవగా భావించి నారాయణ ఆసుపత్రి ఒక గొప్ప రాయితీతో కూడిన వైద్యాన్ని అందిస్తోంది. దీన్ని అందరూ వినియోగించుకోవాలన్నది ఈ పథకం లక్ష్యం.

నారాయణ హాస్పిటల్‌లో కాన్పులు, గర్భకోశ వ్యాధుల (గైనకాలజీ) విభాగం అధునాతన పరికరాలతో అత్యంత నైపుణ్యం, అంతకుమించి అనుభవం కలిగిన స్పెషలిస్టు వైద్యుల పర్యవేక్షణలో అందరికి అందుబాటులో ఆధునిక వైద్యసేవలు అందిస్తుంది. ఆ వివరాలివి..

-ఫీజు కేవలం రూ.1,000/- (5వ నెల నుంచి)
-ఉచిత వైద్య సలహాలు
-స్కానింగ్, మల, మూత్ర రక్తపరీక్షలు ఉచితం
-కాన్పు సమయంలో సిజేరియన్ ఆపరేషన్ చేయవలసి వస్తే ఉచితం.
-సాధారణ కాన్పు ఉచితం.
-ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరవలసినప్పుడు బెడ్ ఛార్జీలు, నర్సింగ్ ఛార్జీలు, రూమ్ రెంట్. మందులు ఉచితం.
తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారికి ట్యూబెక్టమి ఉచితం.

# నారాయణలో 12వేల ఉచిత కంటి శస్త్ర చికిత్సలు




నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు 2006 నవంబరు నుంచి గుర్తింపు పొందింది.జాతీయ అంధత్వ నివారణ సంస్థ (ఎన్‌పిసిబి) సౌజన్యంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డీబీసీఎస్) సహకారంతో ఇది సాధ్యమైంది.అప్పటి నుంచి 100% విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తోంది.జిల్లా ప్రజలతో పాటు పేరెన్నికగన్న స్వచ్ఛంధ సంస్థల ప్రశంసలందుకుంటోంది. ఇప్పటివరకు సుమారుగా 12000కు పైగా శస్త్రచికిత్సలు నిర్వహించింది. అతి తక్కువ కాలంలో అత్యధిక శస్త్రచికిత్సలు నిర్వహించిన ఘనత నారాయణకే దక్కింది. నాణ్యమైన వైద్యసేవలు, నైపుణ్యం గల వైద్యులచే శస్త్రచికిత్సలు, రోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ విభాగం, అత్యంత శుచికరమైన భోజన సౌకర్యాన్ని రోగులకు ఉచితంగా అందిస్తోంది. పూర్తిగా ప్రభుత్వాదేశానుసారం 3 నుంచి 4 రోజులు రోగులను సేవాభావం కలిగిన నర్సింగ్ సిబ్బంది ద్వారా వైద్యచికిత్సలు అందించడం ప్రత్యేక విశేషం. అందుకే జిల్లాలో కంటి శస్త్రచికిత్సలకు ఆదర్శవంతమైంది నారాయణ హాస్పిటల్.కంటి శస్త్రచికిత్సలలో 12000 చికిత్సలు పూర్తి చేసుకున్న నారాయణ ఎడ్యుకేషన్ సొసైటీకి శుభాకాంక్షలు తెలుపుతూ కంటి రోగులకు సేవలందించడంలో నారాయణ హాస్పిటల్ ఒక ప్రత్యేకత సంతరించుకుందని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఇంకా మరెన్నో శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించాలని కోరుకుంటున్నాను.

-డాక్టర్ మంజులమ్మ
డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్,
డి.బి.సి.ఎస్.

### నాణ్యమైన వైద్యసేవలు

నెల్లూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో పీఎంపీల ద్వారా ఎన్నో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. కొన్ని వేల మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. శస్త్ర చికిత్స చేయించుకున్న వారందరు చక్కగా కంటి చూపు రావడంతో పీఎంపీలకు గ్రామీణ ప్రాంతాలలో మరింత ఆదరణ లభిస్తోంది. ఇలాగే మరెన్నో శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.


శేఖవరపు వేణుగోపాల్, జిల్లా పీఎంపీల అధ్యక్షుడు

### అందరికీ నమ్మకం

మేము స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా సిఫార్సు చేసి పంపినప్పుడు వారికి నమ్మకమైన సేవలతో కంటి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. తద్వారా మాకు ఒక సంతృప్తి కలుగుతోంది. ఆనందంగానూ ఉంది.

ఇ.వి.ఎస్.నాయుడు, జిల్లా స్వచ్ఛంధ సంస్థల అధ్యక్షుడు

# అందరిని బాధించే 'గ్యాస్'



డా॥ ఎం.జి. శ్రీనివాస్,
గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్

1) గ్యాస్టిక్ ప్రాబ్లమ్ అనగా ఏమిటి ?

(జ) గ్యాస్టిక్ ప్రాబ్లమ్ అనగా కడుపులో యాసిడ్ ఎక్కువగా స్రవించడం, తేన్పులు రావడం, గుండెల్లో మంటగా ఉన్నట్లు అనిపించడాన్ని గ్యాస్టిక్ ప్రాబ్లమ్ అంటారు.

2) ఇది సహజంగా ఎవరికి వస్తుంది?

(జ) ఈ జబ్బు సహజంగా నూటికి 99% జీవితంలో అందరికీ వస్తుంది. ఇది ప్రమాదకరమైన వ్యాధి కాదు. అయితే కొంతమందికి 5-10 % వరకు ఎక్కువకాలం జీవితంలో బాధిస్తుంది.

3) ఈ గ్యాస్టిక్ ప్రాబ్లమ్ లక్షణాలు ఏమిటి?


(జ) అన్నం తినగానే కడుపు ఉబ్బినట్లు ఉండటం, కడుపులో మంట, తేన్పులు వచ్చినప్పుడు కడుపులోని నీరు, చిన్నచిన్న ఆహార పదార్థాలు గొంతులోనికి రావడం తద్వారా, దగ్గు, ఆస్తమా, దంత వ్యాధులు రావడం పరిపాటి. ముఖ్యంగా ఈ జబ్బు లక్షణాలు మోతాదుకు మించి ఆహారం తీసుకొనుట, మసాలాలతో కూడిన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకొనుట, మందు, పొగతాగడం వలన ఈ వ్యాధి రావడానికి ఎక్కువగా దోహదపడతాయి.

4) ఈ వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు?

(జ) ఎండోస్కోపి (కడుపులో ట్యూబ్ వేయుట) ద్వారా ఈ వ్యాధిని నిర్ధారిస్తారు.

5) ఈ వ్యాధి వలన ప్రమాద లక్షణాలేమిటి?

(జ) గొంతు నొప్పిగా ఉండి మింగలేకపోవడం, రక్తం వాంతి చేసుకోవడం, మలం నల్లగా విసర్జించడం,



బరువు తగ్గడం, వీటిని ప్రమాద సూచికలుగా నిర్ధారిస్తారు.

6) ఈ జబ్బును ఎలా తగ్గించవచ్చు?


(జ) రోజు మోతాదుకు తగినట్లు ఆహారాన్ని కొద్దికొద్దిగా తీసుకోవడం, భోజనం చేసిన వెంటనే నిద్రకు ఉపక్రమించరాదు. 2 గంటల పాటు వ్యవధి తీసుకొని నిద్రించాలి. కాఫీ, టీలు ఎక్కువగా తాగరాదు. మసాలాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకొనరాదు. పొగతాగటం, మద్యం సేవించడం మానుకోవాలి., పొట్టకు బిగువుగా ఉన్న దుస్తులు ధరించరాదు. ఈ వ్యాధి ఉన్న వారు నిద్రపోయే ముందు తలగడ ఎత్తుగా పెట్టుకోవాలి.

7) ఈ వ్యాధికి చికిత్స విధానం ఏమిటి?

(జ) 99% మంది రోగులకు మందులతోనే నయం చేయవచ్చు. 1 % వారికి మాత్రమే ఆపరేషన్ ద్వారా నయం చేయవచ్చు.

ఇందుకు నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లో మెడికల్ గ్యాస్ట్రో విభాగంలో అపార అనుభవం కలిగి అత్యంత నైపుణ్యం గల డాక్టర్ల బృందం ఉంది. అందుకు అధునాతన పరికరాలు కూడా ఉన్నందున పై సమస్య ఉన్నవారు ఈ సేవలను ఉపయోగించుకోవచ్చు..


## తెలుసుకుందాం!




# మెలుకువతో పక్షవాతాన్ని ఆపొచ్చు



డా॥ ఎన్.ఎస్. సంపత్‌కుమార్,
న్యూరాలజిస్ట్




పక్షవాతం అంటే ఏమిటీ ? --

పక్షవాతం (పెరాలసిస్) అనగా వివిధ కారణాల వలన మెదడుకు అకస్మాత్తుగా రక్తప్రసారం ఆగిపోవడం, తద్వారా ఆ భాగంలోని మెదడు కణాలు శక్తిని కోల్పోతాయి.

పక్షవాతంలో రకాలు :-

1వ రకం :- మెదడులోని రక్తనాళాలలో రక్తము గడ్డకట్టి రక్తప్రసరణకు అవరోధం కలగడం.

2వ రకం :- మెదడులోని రక్తనాళాలు చిట్లి మెదడు కణజాలం లోనికి రక్తం ప్రసరించడం వలన.

పక్షవాతం లక్షణాలు :

ఎడమ వైపు మెదడుకు రక్తప్రసారం ఆగిపోతే కలిగే లక్షణాలు :-

1. కుడికాలు, కుడిచేయి పడిపోవడం , మాట పడిపోవడం.
2. రాయలేకపోవడం, జ్ఞాపక శక్తి కోల్పోవడం.
3. అకస్మాత్తుగా కంటిచూపు మసకబారడం.

కుడివైపు మెదడుకు రక్తప్రసారం ఆగిపోతే కలిగే లక్షణాలు :-

1. ఎడమకాలు, ఎడమచేయి పడిపోవడం.
2. దుస్తులు సరిగా వేసుకోలేకపోవడం.
3. జ్ఞాపక శక్తి కోల్పోవడం.

చిన్నమెదడుకు రక్తప్రసారం ఆగిపోతే కలిగే లక్షణాలు :-

1. తల తిరుగుడు, వినికిడి లోపం
2. గొంతు మింగుడు పడకపోవడం
3. నడకలో తూలడం
4. చూపులో తేడా
5. విపరీతమైన వాంతులు, తలనొప్పి

చిన్న మెదడుకు పక్షవాతం వస్తే రోగి కోమాలోకి వెళ్లడం, గుండెనాడి, శ్వాసలో తేడా రావచ్చు.

ట్రాంసియెంట్ ఇస్కెమిక్ ఎటాక్ :-

పక్షవాతం ఒక్కోసారి అకస్మాత్తుగా వచ్చి కొన్ని నిమిషాలు మాత్రమే ఉండి తగ్గిపోవడాన్ని టి.ఐ.ఎ అంటారు. దీనిని తుఫానుకు ముందు హెచ్చరికలా భావించి డాక్టరుని (న్యూరాలజిస్టు) సంప్రదించాలి.

పక్షవాతం ఎవరికి, ఏ వయస్సు వారికి వస్తుంది?

పక్షవాతం ఎవరికైనా ఏ వయస్సు వారికైనా రావచ్చు. పక్షవాతం ముఖ్యంగా రక్తపోటు (బి.పి) మధుమేహ వ్యాధి (షుగర్) గుండె జబ్బు గలవారు, పొగతాగేవారు రక్తంలో అధికంగా కొవ్వు పదార్థాలు కలిగిన వారికి పక్షవాతం వచ్చే అవకాశం ఉంది.

పక్షవాతానికి ఇతర కారణాలు :-

వంశపారంపర్యంగా రావచ్చు. శారీరక శ్రమ, వ్యాయామం చేయని వారికి రావచ్చు. అధిక బరువు కలిగిన వారు, అధికంగా మద్యం సేవించే వారికి రావచ్చు.

పక్షవాత నిర్ధారణ :-

వైద్య పరీక్షలు ద్వారా వ్యాధిని కనుగొనవచ్చు. అవసరమైన మందులు, జీవనశైలిలో మార్పుల ద్వారా పక్షవాతాన్ని నివారించవచ్చు.

చికిత్స :-

పక్షవాతము కన్పించిన 4-30 గంటలలోపు స్ట్రోక్ యూనిట్ (ప్రత్యేక పక్షవాత వైద్యము అందించు నిపుణులైన సిబ్బందితో 24 గంటల వైద్య సదుపాయము కలిగిన హాస్పిటల్)కు తీసుకొని రాగలిగితే మందుల ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు. తదుపరి ఇతర వైద్య చికిత్సలతో పాటు ఫిజియోథెరపి, స్పీచ్ థెరపి, అక్యుపేషనల్ థెరపి వంటి చికిత్సల ద్వారా రోగిని సాధారణ స్థాయికి తీసుకురావచ్చు.

తీసుకోవలసిన జాగ్రత్తలు :-

పొగతాగరాదు, మద్యపానం సేవించరాదు, క్రమం తప్పక వ్యాయామం చేయాలి, పౌష్టిక ఆహారం తీసుకోవాలి, ఎత్తుకు తగిన బరువు వుండేలా చూసుకోవాలి, బీపి షుగర్ అదుపులో వుండేలా చూసుకోవాలి.



డా॥ అమర్‌రఘునారాయణ్
ప్లాస్టిక్ సర్జన్

# బోదకాలికి ప్లాస్టిక్ సర్జరీ

బోదకాలు వ్యాధి దోమ కాటు వలన సంక్రమించే వ్యాధి. ఈ వ్యాధి ఎక్కువగా తీరప్రాంత జిల్లాలైన నెల్లూరు, ప్రకాశం, కృష్ణ, గోదావరి జిల్లాలలో వ్యాపించి ఉంది. ఈ వ్యాధి మొదట చలిజ్వరంతో కూడి గజ్జల్లో బిళ్లలు కట్టడం, దానికి సంబంధించిన వైపు ముఖ్యంగా మోకాలి కింద నుంచి పాదం వరకు వాపు వస్తుంది. గతంలో ఈ వ్యాధికి చలిజ్వరాన్ని తగ్గించడానికి మాత్రమే వైద్యం జరిగేది. కానీ కాలు వాపు తగ్గించడానికి వైద్యం జరిగేది కాదు. ప్రస్తుతం ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ ద్వారా ఆపరేషన్ చేసి బోదకాలిని మామూలు స్థితికి తెస్తున్నారు. అంతే కాకుండా చలిజ్వరాన్ని పూర్తిగా తగ్గించి మళ్లీ ఈ వ్యాధి తిరగబెట్టకుండా కాలి పరిమాణం పెరగకుండా సంపూర్ణ వైద్యం చేయడానికి వీలవుతున్నది.




సర్జరీకి ముందు



సర్జరీ తర్వాత..

## కోస్తా వాసులకు శుభవార్త

డా॥ అమర్ రఘునారాయణ్, ప్లాస్టిక్, కాస్మొటిక్ సర్జన్ ఆధ్వర్యంలో నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఐదేళ్ల నుంచి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా దాదాపు 500 మంది బోదకాలి రోగులకు విజయవంతంగా ప్లాస్టిక్ సర్జరీ చేశారు. ఈ ఘనత నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికే చెందుతుంది.



సర్జరీకి ముందు



సర్జరీ తర్వాత..

# శస్త్ర విజయాలు

## తుంటి ఎముకకు ఆపరేషన్ - నాలుగేళ్ల నొప్పి మాయం




డాక్టర్ బి.ఎల్.ఎస్.కుమార్‌బాబు
ఆర్థోపెడిషియన్



శస్త్రచికిత్సకు ముందు తీసిన ఎక్సరే


యాభయి ఏళ్ల వయస్సున్న వ్యక్తి కాలేషా. ఇతనికి 4 సంవత్సరాల క్రితం యాక్సిడెంట్‌లో తుంటి ఎముక విరిగింది. ఒక హాస్పిటల్‌లో ఆపరేషన్ చేశారు. అయినా నొప్పి తగ్గలేదు. అంతేకాక సరిగ్గా నడవలేని పరిస్థితి. ఎంతమంది డాక్టర్లను కలిసినా నొప్పిమాత్రలు ఇచ్చేవారు. కాని నొప్పి తగ్గలేదు. దీంతో పనికి వెళ్లాలన్నా కష్టంగా మారింది. అతను నారాయణ హాస్పిటల్‌కు వచ్చాడు డాక్టర్ బి.ఎల్.ఎస్.కుమార్‌బాబుకు చూపించాడు. ఆయన ఎక్స్-రే తీయించారు. ఆపరేషన్ చేసిన చోట తుంటి ఎముకలోని స్క్రూలు విరిగి, ఎముక సరిగ్గా అతుక్కోలేదని గమనించారు. అందువల్ల సరిగ్గా నడవలేకుండా ఉన్నాడని నిర్ధారించారు.

అందుకోసం మళ్లీ ఆపరేషన్ చేశారు. తుంటి ఎముకను బోన్ సిమెంటుతో కృత్రిమంగా అమర్చారు. ఆపరేషన్ చేసిన రెండోరోజే నడిచే విధంగా చేయగలిగారు. ఆరోగ్యశ్రీ ఇందుకు సహాయపడింది. పేషంట్‌కి నొప్పి తగ్గిపోయింది. పనికి వెళ్లడం సులభమైంది.




ఆపరేషన్ జరిగిన తర్వాత...

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | సంపత్ తిరునావుక్కరసు |
| స్వస్థలం | : | చెన్నై |
| ఎంబీబీఎస్ | : | కీల్పాక్ మెడికల్ కాలేజి, చెన్నై (1975) |
| ఎం.ఎస్. (జనరల్ సర్జరి) | : | కీల్పాక్ మెడికల్ కాలేజి, చెన్నై (1979) |
| ఎంసీహెచ్ (సర్జికల్ గ్యాస్ట్రో) | : | మద్రాస్ మెడికల్ కాలేజి, చెన్నై (1996) |
| అధ్యాపకుడిగా | : | అసోసియేట్ ప్రొఫెసర్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ సర్జరీ, 1979-1996) కీల్పాక్ మెడికల్ కాలేజి, చెన్నై |
| ఆచార్యుడిగా | : | ప్రొఫెసర్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, 1998-2009, మద్రాస్ మెడికల్ కాలేజి |
| హెచ్.ఓ.డి | : | ప్రొఫెసర్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు (2009 నుంచి) |
| ప్రత్యేకతలు | : | అప్పర్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సర్జరీ. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ (పార్ట్ ఆఫ్ ది ఫస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ టీమ్ ఇన్ తమిళనాడు ) హెపటో బైలియరీ పాంక్రియాటిక్ సర్జరీ |
| అవార్డులు | : | తమిళనాడు ప్రభుత్వంచే ఎక్కువ సర్జరీలు చేసిన ఉత్తమ సర్జన్ అవార్డులు (2006 నుంచి 2008 వరకు ) |
| ప్రాతినిధ్యం | : | పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు అధ్యక్షుడు |
| వైద్య వ్యాసాలు | : | జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో వ్యాసాలు |
| ఎగ్జామినర్ | : | దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, ఎంఎస్ (జనరల్ సర్జరీ), ఎంసీహెచ్ (సర్జికల్ గ్యాస్ట్రో) |

# ప్రాణ బిక్ష పెట్టారు

నా పేరు షేక్ మస్తాన్.(43) మాఊరు ముత్తుకూరు. తీవ్రమైన కడుపు నొప్పితో చెన్నై లోని ఒక ప్రముఖ ఆసుపత్రికి వెళ్లాను. అక్కడకు వెళ్లగానే వారు ఆపరేషన్ చేశారు. అయితే కడుపు నొప్పి తగ్గకపోగా ఇన్‌ఫెక్షన్ సోకడంతో మరల అదే ఆసుపత్రిలో రెండోసారి సర్జరీ నిర్వహించారు అయినా నయంకాలేదు.పైగా ప్రాణాపాయ స్థితి వచ్చింది. ఇక లాభంలేదు ఇంటికి తీసుకెళ్ళండని చెన్నై ఆసుపత్రివారు చెప్పడంతో నేను ఇంటికి వచ్చేశాను. మా గ్రామం లోని



మస్తాన్

## స్పందన

బంధుమిత్రుల సలహామేరకు నారాయణ హాస్పిటల్ లో సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి విభాగాధిపతి డా॥ తిరునావుక్కరసు గారిని సంప్రదించాను. వెంటనే నన్ను ఆసుపత్రిలో చేర్చుకొని అత్యవసర చికిత్సలు చేశారు.తదుపరి మా అభ్యర్థన మేరకు శస్త్రచికిత్స నిర్వహించారు. దాదాపు 60 రోజుల పాటు ఎంతో శ్రమించి నాకు ఇన్‌ఫెక్షన్ తగ్గించి ప్రాణభిక్ష పెట్టారు. నా వైద్యం నిమిత్తం సుమారు రూ.16 లక్షలకు పైగా నేను అప్పుచేసి చెన్నై ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నా నయం కాక పోగా ప్రాణాపాయ స్థితి వచ్చింది. అతి తక్కువ ఖర్చుతో, కంటికి రెప్పలా చూసి నాకు పునర్జన్మ ఇచ్చిన డా॥ తిరునావుక్కరసు, డా॥ శివరాజ్, డా॥ వర ప్రసాద్ వారి బృందానికి ప్రత్యేకంగా నారాయణ ఆసుపత్రి యాజమాన్యానికి ఎప్పటికీ కృతజ్ఞుడ్ని.

# కిడ్నీ మార్పిడి ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

శాతం పెరగకుండా కాపాడుతుంది.

### గుర్తించే లక్షణాలు

ఆకలి లేమి, వాంతులు, ఆయాసం, అలసట, దురదలు, మూత్రం తగ్గిపోవడం, వంట్లో నీరు పెరగడం (కాళ్ల వాపు, కళ్ల చుట్టు వాపు), కిడ్నీ వ్యాధి ఎక్కువైతే గుండె, మెదడుపై ప్రభావం చూపుతాయి. రక్తహీనత, అధిక బీపీలు కలిగి తద్వారా గుండె పెద్దదవుతుంది.

### వ్యాధికి కారణాలు

ఎక్కువమందిలో షుగర్, అధిక బీపీ మూలాన కిడ్నీ ఇబ్బంది వస్తుంది. ప్రతి పదిమందిలో ఒకరికి ఏదో రకమైన కిడ్నీ వ్యాధి ఉండే అవకాశముంది. కిడ్నీలో రాళ్లు, మూత్రంలో ప్రొటీన్ పోవడం, యూరిన్ ఇన్ఫెక్షన్, నొప్పి మాత్రలు ఎక్కువ వాడడం, కిడ్నీలలో నీటి తిత్తులు మొదలైనవి కూడా కిడ్ని వ్యాధిని కలిగిస్తాయి.

### వ్యాధికి అవకాశాలివి

షుగర్, బీపీ ఉన్న వాళ్లు, కుటుంబంలోగాని, సమీప బంధువులలోగాని కిడ్ని జబ్బు వున్న వాళ్లు, తరచూ మూత్రం ఇన్ఫెక్షన్లతో బాధపడే వాళ్లు, గర్భంతో వున్నప్పుడు బీపి ఎక్కువగా ఉన్నవాళ్లు, పసితనంలో వచ్చిన కిడ్ని జబ్బులకు సరియైన వైద్యం చేయించుకోని వాళ్లు, ఊబకాయులు (ఎక్కువ లావు వుండే వాళ్లు), నొప్పి మాత్రలు, నాటు మందులు ఎక్కువ వాడేవాళ్లు, కిడ్నీలలో రాళ్లతో బాధపడే వాళ్లు, 50 ఏళ్లు పైబడిన వాళ్లు

### నిర్ధారణ పరీక్షలు

వ్యాధి తొలిదశలో కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, రక్తంలో క్రియాటినిన్, హిమోగ్లోబిన్, మూత్రంలో ప్రొటీన్, జి.ఎఫ్.ఆర్ (కిడ్నీ వడపోత సామర్థ్యం) పరీక్షలు సరిపోతాయి. తర్వాత దశలో అవసరాన్ని బట్టి మూత్రంలో 24 గంటలు ప్రొటీన్ లీక్, అల్ట్రాసౌండ్, కిడ్నీ స్కానింగ్, రక్తములో కాల్షియం, ఫాస్ఫరస్, యూరిక్ యాసిడ్ పరీక్షలు, డాక్టరు సలహా మేరకు మరికొన్ని పరీక్షలు చేయించుకోవాలి. కిడ్నీలు పూర్తిగా రెండు విఫలమైనపుడు రెండు మార్గాలను అనుసరించవలసివస్తుంది.

**1. డయాలసిస్ 2. కిడ్నిమార్పిడి**

**డయాలసిస్ :** రక్తంలోని మలినాలను యంత్రం ద్వారా శుద్ధి చేయడం ఇది వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకోవాల్సి వస్తుంది. డయాలసిస్ చేయించుకునేటపుడు ఆహారనియమాలు పాటిస్తూ షుగరు, బి.పికి సంబంధించిన మాత్రలు, రక్త హీనతకు ఇంజెక్షన్లు వాడవలసి వస్తుంది.

**కిడ్నీ మార్పిడి :** కిడ్నీలు పూర్తిగా విఫలమైనపుడు డయాలసిస్ తోపాటు కిడ్నీ మార్పిడి చేయించుకోవడం ఒక చికిత్సావిధానం కిడ్నీ దాతలకు కొన్ని పరీక్షలు చేయించి వాటిలో ఎటువంటి ఇబ్బంది లేనపుడు శస్త్ర చికిత్స ద్వారా వారి నుంచి ఒక కిడ్నీని తొలగించి దానిని కిడ్నీ విఫలమైన గ్రహీతకు అమరుస్తారు. కిడ్నీ మార్పిడి తర్వాత వ్యాధి నిరోధక శక్తిని తగ్గించే మందులను జీవితాంతం వాడవలసి వస్తుంది. దీని మూలంగా కొన్ని వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉన్నందున చాలా జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. డాక్టరు గారి సలహా లేకుండా ఎటువంటి మందులు వాడటం మంచిది. కాదు.

## యాంత్రిక అద్భుతాలు

### మధుమేహులకు వరం

# HbA1c Analyser

ఈ అధునాతన యంత్రం వలన మధుమేహ రోగుల షుగర్ లెవల్స్‌ని ఖచ్చితంగా తెల్సుకోవచ్చు. రక్తంలో ఉండే హిమోగ్లోబిన్‌తో షుగర్ కణాలు ఎంతకాలం నుంచి కలసి ప్రవహిస్తున్నాయని నిర్ధారిస్తూ వ్యాధి ఎంతకాలం నుంచి ఉన్నది కూడా తెలుస్తుంది. ఈ అధునాతన యంత్ర పరీక్ష వలన షుగర్ వ్యాధి ఉన్నదా అనే కాకుండా షుగర్ వ్యాధి రాబోతుందా అనే మూడు విషయాలను ఖచ్చితంగా నిర్ధారించుకోవచ్చు.



షుగర్ వ్యాధి లేదు అంటే 5.7% కంటే తక్కువగా నమోదు కావాలి. షుగర్ వ్యాధి ఉంది అనగా 6.5% కంటే ఎక్కువగా నమోదు కావాలి. షుగర్ వ్యాధి రాబోతుంది అంటే.. 5.7% నుంచి 6.4% వరకు నమోదు కావాలి.అందువలన ఈ అధునాతన మధుమేహ సూచిక యంత్రం వలన వ్యాధిని ఖచ్చితముగా నిర్ధారించుకోవచ్చు. ముఖ్యంగా ఈ వ్యాధి వలన వచ్చే ప్రమాదాలు అనగా హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీవ్యాధులు, కంటిచూపు కోల్పోవడం, నరాల బలహీనతలకు గురికాకుండా కాపాడుకోవచ్చు.చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రముఖ నగరాలలో మాత్రమే అందుబాటులో ఉండే అత్యంత అధునాతన **HbA1C analyzer (D-10, BIORAD-USA)** పరికరాన్ని నెల్లూరు పరిసర వాసులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత నారాయణ ఆసుపత్రిదే.. దీని పరీక్ష ఫీజు కూడా ఇతరులతో పోలిస్తే చాలా తక్కువ. ఈ పరీక్ష కోసం ఉదయాన్నే అల్పహారం తీసుకోకుండా ఉండాల్సిన అవసరం లేదు.

# కొత్త బలగం

**అద్భుత వైద్యులకు అత్యున్నత అధునాతన యంత్రాలకు పెట్టింది పేరు నారాయణ మెడికల్ కళాశాల.ఎన్నో విభాగాల్లో మెరికల్లాంటి వైద్యులు తమ సేవలను అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు తమ ప్రతిభాపాటవాలను రోగుల సేవలో వినియోగిస్తున్నారు. నారాయణ వైద్య బృందంలో చేరి కొత్తగా సేవలందించేందుకు మరికొందరు ముందుకొచ్చారు . వారి వివరాలివి.**

గణేష్‌కుమార్ రెడ్డి.ఎం



- (అర్థోపెడిక్), ఎం.బి.బి.ఎస్, జె జె. ఎం మెడికల్ కాలేజి, (దావణగెరె), ఎం.ఎస్, డాక్టర్ పాటిల్ మెడికల్ కాలేజి, పూనె

డాక్టర్ ఎస్.సతీష్‌కుమార్



- (ఇ.ఎన్.టి), ఎం.బి.బి.ఎస్ - కర్నూల్ మెడికల్ కాలేజి, కర్నూల్, ఎం.ఎస్. పి.జి.ఐ.ఎం.ఇ.ఆర్ -(చండీగర్)

బి.రాజేంద్రరెడ్డి



-(ఆప్తమాలజి), - ఎం.బి.బి.ఎస్ - నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు, ఎంఎస్, నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు

జి.గోవింద రాజు



- (న్యూరాలజి), ఎం.బి.బి.ఎస్, మైసూర్ మెడికల్ కాలేజి, మైసూర్, ఎం.డి బెంగళూర్ మెడికల్ కాలేజి, బెంగళూరు -డి.ఎం - నింహాన్స్, బెంగళూరు

డాక్టర్ విజయ్‌అమర్‌నాథ్‌రెడ్డి



- (కార్డియాలజి), ఎం.బి.బి.ఎస్ - కర్నూల్ మెడికల్ కాలేజి, కర్నూల్, ఎం.డి నిజామ్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్, డి.ఎం నిజామ్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్

డాక్టర్ పి.కుప్పుస్వామి



- (సి.టి.సర్జరీ), ఎం.బి.బి.ఎస్ -రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ, ఎం.ఎస్. రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ, ఎంసిహెచ్ - ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,

ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ పి. నరసింహారెడ్డి, (మెడికల్ సూపరింటెండెంట్), | 9440291048 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4 మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికి త్స 7 ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9 ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి